సంతలనుంచి కబేళాలకు

- గోవధపై నిషేధం ఉన్నా ఆగని పశువుల రవాణా
- రక్షణ కల్పించలేకపోతున్న చట్టం

పాలకుర్తి టౌన్: సంతలే కేంద్రాలుగా పశువులు కబేళాలకు తరలుతున్నాయి. గో సంరక్షణ చట్టాలు ఉన్నా సరిగా అమలు కాకపోవడంతో పశువుల అక్రమ రవాణా ఆగడం లేదు. గోవులను వధించే చర్యలకు అడ్డుకట్ట వేస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన గో సంరక్షణ చట్టంపై జంతు ప్రియులు హర్షం వ్యక్తం చేశారు. అయినా గుట్టుచప్పుడు కాకుండా పశువుల అక్రమ రవాణా కొనసాగుతుంది. పోలీసు అధికారుల నిఘా కొరవడడంతో కబేళాలకు తరలుతున్నాయి. జిల్లాలోని పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. సంతల నుంచి పశువులను ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారు. ఒకే వాహనంలో మోతాదుకు మించి పశువులను కుక్కి రవాణా చేస్తు కనీసం తాగడానికి నీరు కూడా అందించడం లేదు. గోవులు, పశువులను తరలిస్తున్న వాహనాలపై గో సంరక్షణ నాయకులు నిఘాపెట్టి పోలీసులకు సమాచారం అందిస్తున్నారు. పశువులు రవాణా చేసే వాహనాలను పోలీసులు పట్టుకుని జరిమానా విధిస్తున్నారు. లేందటే నామమాత్రంగా కేసులు పెట్టి వదిలివేయడం పరిపాటిగా మారింది. సంతకు తీసుకొచ్చే పశువుల్లో అధికంగా కబేళాలకు తరలిస్తున్నారు. ఈ దారుణంపై జంతు ప్రేమికులు, గో సంరక్షణ సంఘాల నేతలు నిత్యం పోరాడుతునే ఉన్నారు.

రక్షణ కల్పించలేకపోతున్న చట్టం..

గోవధను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రివెన్స్ ఆఫ్ క్రూఎల్టి టూ యానిమల్ (రెగ్యులేషన్ ఆఫ్ లైఫ్ స్టార్ మార్కెట్) రూల్స్ 2017 జూన్ 7వ తేదీన సవరణ చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ చట్టం ప్రకారం గేదెలు, ఆవులు, కోడె దూడాలు, ఎద్దులు లాంటివి వధించాడానికి వీలు లేదు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి శిక్షలు విధిస్తారు. ఈ చట్టం ప్రకారం పశువులను ఎక్కడపడితే అక్కడ విక్రయిండచానికి వీలు లేదు. పశువుల సంతలు ఏర్పాటు చేయాలన్నా మార్కెట్ కమిటీల నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. పశు క్రయ విక్రయాల భాధ్యతలను మార్కెట్ కమిటీలకు అప్పగించి. ఈ నిబంధనలు ఎక్కడా అమలు కాకపోవడం గమనార్హం. జిల్లా నుంచి ఏదో రూపంలో పశువులు, ఆవులు వాహనాల్లో కబేళాలకు తరలిపోతున్నాయి. ఒత్తిడి పెంచినప్పుడు మాత్రమే పోలీసులు హడావుడి చేస్తున్నారు. ఒకటో, రెండో గోవులు, పశువుల తరలిపంపు వాహనాలను పట్టుకుంటున్నారు. వీటిపై పోలీసులు నిఘా పెట్టాల్సి ఉంది.


పోలీసులు పట్టుకున్న పశువుల వాహనం(ఫైల్)

పశువుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరి



నిబంధనల మేరకు క్రయ, విక్రయాలు తప్పనిసరి. వ్యవసాయ పనులకు అవసరాల నిమిత్తం పశువులను కొనుగొలు చేయవచ్చ, అందుకు ఎటువంటి అభ్యంతరాలు లేవు. సాధారానంగా అయితే తొలకరి జల్లులు పడే జూన్ మాసం లో వ్యవసాయ పనుల కోసం సంతలో ఎద్దులు, దూడలు కొనుకొలు చేసుకొవచ్చు. పనులు ముగిసిన 6 నెలల తర్వాత పశువులను సంతలో విక్రయించుకొవచ్చు. వ్యవసాయానికి ఉపయోగపడే 14 సంవత్సరాల లోపు వయసు ఉన్న పశువులను కబేళాలకు తరలించడానికి వీలు లేదు.

– అశోక్‌రెడ్డి, పశువైద్యాధికారి, పాలకుర్తి

వారసంతలో నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలి

జిల్లాలో ప్రధానంగా లింఘాలఘనపురం మండలం నవాబుపేట, పాలకుర్తి, రఘునాథపల్లి, బచ్చన్నపేట, నర్మెట, చిల్పూర్, జఫర్‌గఢ్‌లో పశువుల వారసంతలు ఉన్నాయి. వీటిలో వారానికి లక్షలాది రుపాయల్లో విక్రయాలు జరుగుతున్నాయి. వీటిలో అధిక శాతం పశు సంపద కబేళాలకు తరలిపోతుంది. సంతలో పశువులను వ్యవసాయ దారులకు మాత్రమే విక్రయించాలని, పశువులను కొనుగోలు చేసే వారు, విక్రయించాలనే నిబంధన పటిష్టంగా అమలు చేయాలి.

ప్రతీఒక్కరు మొక్కలు నాటాలి


పాలకుర్తి టౌన్: బమ్మెరలో మొక్క నాటుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి


తరిగొప్పుల అంగన్‌వాడీ కేంద్రంలో..

సాక్షి నెట్‌వర్క్: ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు కోరారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా మొక్కలు నాటి నీరుపోశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మొక్కలను పెంచడం ద్వారా సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, అలాగే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

జనగామ: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.24,73,500 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నాయకులు పంపిణీ చేశారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం జనగామ అర్బన్, రూరల్, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల మండలాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, మండల, పట్టణ అధ్యక్షుడు టౌన్ పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, తాళ్ళ సురేష్‌రెడ్డి, బైరగోని యాదగిరి గౌడ్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ బా వండ్ల నాగ జ్యోతికృష్ణంరాజు, మాజీ కౌన్సిలర్లు ముస్త్యాల దయాకర్, జూకం లక్ష్మి శ్రీశైలం, మాజీ కోఆప్షన్ సభ్యులు మసిఉర్ రెహమాన్, నీలా యాదగిరి, దండు ఉపేందర్, అరుణ్, శ్రవణ్ ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిల్పూరు: కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అందుతుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం 20 మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, 27 మందికి సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. తహసీల్దార్ సరస్వతి, ఆర్‌ఐ తూలూరి లోకేష్, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందుకున్న మహిళలతో ఎమ్మెల్యే కడియం

ఓపెన్ స్కూల్ ఓ వరం


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

నర్మెట: బడి మానివేసిన వారికి ఓపెన్ స్కూల్ వరమని , విద్య అందరి బాధ్యతగా భావించాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, సీఎంఓ వేముల నాగరాజు, ఉల్లాస్ టాస్ ఇంచార్జ్ మరాల శంకర్ రావు అన్నారు. మండలకేంద్రంలోని ఎంఆర్‌సి భవనంలో సోమవారం ఓపెన్ స్కూల్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన వారు మాట్లాడారు. అందరికీ విద్య, అందరిదీ విద్య బాధ్యత అన్నారు. విద్య మానేసిన మహిళలు 10, ఇంటర్ విద్యను పూర్తి చేయవచ్చని , ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. హెచ్‌ఎం వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొడకండ్ల: ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశం పొందేందు కోసం ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ నెల 31వ తేదీ వరకు ప్రవేశాలు పొందాలని కోఆర్డినేటర్ గ్రేస్‌కేజియారాణి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ పసునూరి సత్యనారాయణలు కోరారు. ఓపెన్ స్కూల్‌లో పదో తరగతిలో ప్రవేశం కోసం కనీసం 14 ఏళ్లు, ఇంటర్మీడియట్‌లో ప్రవేశం కోసం కనీస వయస్సు 15 ఏళ్లు, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని, ఆసక్తి కలిగిన వారు 9515246951, 9490112204 నంబర్లకు ఫోన్ చేయాలని వారు కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

తరిగొప్పుల: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల క్లస్టర్ ఇన్‌చార్జ్ రావేళ్ల రవి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అంకుషాపూర్, వాచ్యాతండా, కొత్తతండా, మాన్సింగ్‌తండాలలో సోమవారం నిర్వహించిన సన్నాహాక సమావేశం వారు మాట్లాడారు. మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, పసుల ఏవేలు, చిలువేరు లింగం,ఏదెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లకు తాగునీటి సౌకర్యం


గేట్‌వాల్వ్ ఓపెన్ చేస్తున్న రాజారెడ్డి

- మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లిలో డబుల్‌బెడ్రూం ఇళ్లలో నివసిస్తున్న పేదలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకుని తాగునీటి సౌకర్యం కల్పించినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానికులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన డబుల్‌బెడ్రూం ఇళ్ల పైపులైన్‌కు గేట్ వాల్వ్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ డబుల్‌బెడ్రూం ఇళ్లకు తాగు నీటి సౌకర్యం కల్పించాలని సీపీఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులును కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. వారు వెంటనే స్పందించి తాగు నీటి సమస్య తీర్చారన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్, ఎంపీడీఓకు సీపీఐ తరఫున ధన్యావాదాలు తెలిపారు.

చర్య తీసుకోవాలి


ధ్వంసం చేసిన పంటను చూపిస్తున్న రైతు

స్టేషన్‌ఘన్‌పూర్: దౌర్జన్యంగా తన వ్యవసాయ భూమి నుంచి బాటను తీసి వరినాట్లు వేసిన పంటను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతు చిలగాని శ్రీనివాస్ కోరారు. సోమవారం బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వనాథపురం గ్రామానికి చెందిన చిలగాని శ్రీనివాస్ గ్రామంలోని సర్వేనంబర్–3లో 13 సంవత్సరాల క్రితం ఎలుగం మల్లేశం వద్ద ఎకరం 5గుంటల భూమిని కొనుగోలు చేశాడు. అప్పటి నుంచి సదరు భూమిలో వరిపంటను సాగు చేస్తున్నట్లు తెలిపాడు. అయితే అదేగ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తన భూమి నుంచి వారి పొలాలకు బాట ఉందని, దౌర్జన్యంగా డోజర్‌తో వరినాట్లు వేసిన పంటను ధ్వంసం చేస్తూ బాట తీశారని ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామానికి చెందిన ఎస్సీలను ముందు పెట్టి దౌర్జన్యంగా పంటను ధ్వంసం చేశారని వాపోయాడు. దున్నకాలు, వరినాట్లకు రూ.15వేలు ఖర్చు చేశానని, ముందస్తు సమాచారం ఇవ్వకుండా అక్రమంగా బాట తీశారని, ఈ విషయమై రెవెన్యూ, పోలీసు అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరాడు.

అకారణంగా విధుల నుంచి తొలగించారని నిరసన

- న్యాయం చేయాలని వేడుకోలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని కోమటిగూడెం మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేసే గాదరి భిక్షపతి తనను అకారణంగా పంచాయతీ కార్యదర్శి విధుల నుంచి తొలగించారని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశాడు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివరాలు తెలిపారు. పేద దళిత కుటుంబానికి చెందిన భిక్షపతి కోమటిగూడెం గ్రామ పంచాయతీలో గత 14 ఏళ్లుగా మల్టీపర్పస్ వర్కర్‌గా, వాటర్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, కార్యదర్శి సంతోష్ తన స్థానంలో మరో వ్యక్తిని నియమించాడని తెలిపాడు. తనకు నెలకు వచ్చే రూ.9,500 వేతనాన్ని ఇద్దరికి పంచి ఇచ్చాడని, తన స్థానంలో మరో వ్యక్తిని నియమించిన విషయమై ప్రశ్నించినందుకు అకారణంగా విధుల నుంచి తొలగించాడని, 9 నెలలుగా విధుల్లోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. పని లేకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని వాపోయాడు. ఈ విషయమై పలుమార్లు ఎంపీడీఓ, ఎంపీఓ దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నాడు. గత నెలలో గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్‌కు, జిల్లా పంచాయతీ అధికారికి సైతం ఫిర్యాదు చేశానని, ఇంతవరకూ స్పందన లేదని వాపోయాడు. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కార్యదర్శి సంతోష్ కాళ్లు మొక్కినా కనికరించడం లేదని, విధుల్లోకి తీసుకోనట్లయితే తనకు ఆత్మహత్యయే శరణ్యమని విలపిస్తూ తెలిపాడు. ఈ విషయమై ఎంపీఓ నర్సింగరావును వివరణ కోరగా కార్యదర్శితో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.


నిరసన తెలుపుతున్న బాధితుడు భిక్షపతి

బెల్ట్ షాపులను తొలగించాలి

జనగామ రూరల్: పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలు, ఆలయాల వద్ద ఉన్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ కోరారు. ఈ మేరకు అమ్మ టీం సభ్యులతో సోమవారం కలెక్టర్ రిజ్వాన్‌బాషాను కలిసి వినతిపత్రం అందజేశారు. గండి నాగరాజు దుబ్బాక వీరస్వామి, వంగ భీమ్‌రాజ్, పండుగ నరేష్, మద్దెల కార్తీక్ ఉన్నారు.


‘కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి’


చెక్కులు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నర్మెట: కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధికి నోచుకుందని, బడుగు, బలహీణ వర్గాలకు పెద్దపీట వేశారని మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో చికిత్సపొందిన అమ్మాపురానికి చెందిన కుర్ర సత్యనారాయణకు మంజూరైన రూ.31,500, బర్రె మాధవికి రూ.32 వేలు, డీసీ తండాకు చెందిన కొర్ర సురేష్‌కు రూ. 60 వేలు, హన్మంతాపురానికి చెందిన మూల కిరణ్‌కు రూ. 62 వేలు, రావుల లక్ష్మికి రూ.23 వేలు, మచ్చుపహాడ్‌కు చెందిన అంకోజు రాజుకు. రూ.10 వేలు, మండల కేంద్రానికి చెందిన చిలుమోజు రితీష్‌కు రూ.11,500, ఎల్. రఘుకు రూ. 8,500 విలువ చేసే చెక్కులను పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం అందజేశారు. మాలోత్ శ్రీనివాస్, రామిని శివరాజ్, నీరటి సుధాకర్, నక్కల రవి, కొర్ర పాపన్న, ఎలబోయిన నరేష్, గుడికందుల నరహరి, ఇట్టిబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్

జఫర్‌గఢ్: ఇంట్లో ఒంటరిగా ఉంటున్న బాపమ్మ మెడలోంచి బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన వారిలో ఒకరిని అరెస్టు చేసినట్లు వర్ధన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. ఓబులాపూర్ గ్రామానికి చెందిన చీపురు సులోచనకు ఇద్దరు కుమారులు. కాగా, పెద్ద కుమారుడు యాకస్వామి హైదరాబాద్‌లోని చర్లపల్లిలో నివాసం ఉంటున్నాడు. అతడి కుమారులు అఖిల్, ఇంకో మైనర్ కలిసి ఒంటరిగా ఓబులాపూర్‌లోని బాపమ్మ ఇంటికి ఈ నెల 10వ తేదీన బైక్‌పై వచ్చారు. అర్ధరాత్రి నిద్రలో ఉన్న సులోచన మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోతుండగా ఆమె వారిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీంతో బాపమ్మను నెట్టేసి బైక్‌పై పారిపోయారు. గ్రామ శివారులోని తమ్మడపల్లి (జి) జంక్షన్ వద్ద ఉన్న ఓ కిరాణం షాపు వెనుకాల ఉన్న చెట్ల పొదలో బంగారు గొలుసును దాచిపెట్టి చర్లపల్లికి వెళ్లారు. తిరిగి 14వ తేదీన బైక్‌పై అఖిల్ వచ్చి దాచిపెట్టిన బంగారు గొలుసును తీసుకుని వెళ్తున్న క్రమంలో బాధితురాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జఫర్‌గఢ్ శివారు నల్లబండ వద్ద పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి 30 గ్రాముల బంగారు గొలుసుతో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అఖిల్‌పై కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు వారు పేర్కొన్నారు. ఏఎస్సై వెంకటనారాయణ పోలీస్‌సిబ్బంది ఉన్నారు.


నిందితుడి అరెస్టు చూపుతున్న సీఐ, ఎస్సై

‘ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు’

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో సర్వే నంబర్ 46లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు ఇటీవల ఆర్డీఓ డీఎస్ వెంకన్న ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు సర్వే చేపట్టి హద్దులు ఏర్పాటు చేశారు. సర్వే నంబర్ 46లో ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చట్టరిత్యా శిక్షార్హులంటూ అక్కడ బోర్డును సైతం ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల సదరు బోర్డు ఏర్పాటు చేసిన స్థలంలో భూమిని చదును చేయడంతో సోమవారం సదరు స్థలాన్ని ఆర్‌ఐ సతీష్ పరిశీలించారు. ఈమేరకు తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నిస్తే ఎంతటి వారైనా వదిలేది లేదన్నారు.

చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండకు చెందిన బట్టమేకల అనీల్‌యాదవ్ ఇటీవల మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి తనవంతుగా రూ.5వేల సాయం అందించారు.

ఒడిశా మంత్రి రాజీనామా చేయాలి



కొడకండ్ల: ఒడిశా రాష్ట్రంలో హెచ్‌ఓడీ లైంగిక, మానసిక వేధింపులు భరించలేక మనస్థాపంతో ఏబీవీపీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనకు బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర మంత్రి మోహన్‌చరణ్ వెంటనే రాజీనామా చేయాలని ఎస్‌ఎస్‌యూఐ నాయకులు దేశగాని హరగోపాల్‌గౌడ్, గిరగాని కార్తీక్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఎన్ఎస్‌యూఐ జాతీయ, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు మండలకేంద్రంలో మంత్రి మోహన్‌చరణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

17న రైతు సంఘం మహాసభలు

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రైతు సంఘం స్టేషన్ ఘన్‌పూర్ మండల మహాసభలను ఈనెల 17వ తేదీన డివిజన్ కేంద్రంలో నిర్వహించనున్నామని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు లింగనబోయిన కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు రైతు సంఘం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఇప్పగూడెంలో సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం సంఘం గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీను అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడారు. నాయకులు మంద మొగిలి, చట్ల రాజు, కత్తుల సంపత్, రమేష్, లింగయ్య, మల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

‘గిరిజనులను మోసం చేసిన కాంగ్రెస్’

దేవరుప్పుల: అధికారంలోకి వచ్చేముందు అనేక వాగ్దానాలు చేసి ఆచరణలో గిరిజనులకు పైసా కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్లె సుందర్‌రామిరెడ్డి(పీఎస్‌ఆర్) విమర్శించారు. సోమవారం

సంక్షిప్త సమాచారం

మండలంలోని మాధాపురంలో స్థానిక సంస్థల ఎన్నికల సమయత్తం కోసం బీఆర్‌ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్‌సింగ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేషమ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుకాని రాజు తదితరులు పాల్గొన్నారు.

‘పేదలకు గూడు, కూడు కల్పన కాంగ్రెస్ ఘనతే’

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా పేదలకు గూడు, కూడు కల్పన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల నుంచి తిర్మలగిరి సీఎం రేవంత్‌రెడ్డి సభకు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు



చిల్పూరు: ఫత్తేపూర్ పంచాయతీ పరిధిలోని బండలగట్టు శివగంగేశ్వరి ఆలయంలో సోమవారం వర్షాల కురువాలని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణ దాత, అర్చకులు వేల్పుల లక్ష్మీగట్టయ్య వేద మంత్రాల నడుమ వరుణ పూజలు చేపట్టారు.

బొడ్రాయికి..

జనగామ రూరల్: వర్షాలు కురువాలని వడ్లకొండ గ్రామంలో మహిళలు బొడ్రాయికి నీరుపోసి పూజలు నిర్వహించారు. హరీష్, రాంమోహన్ రెడ్డి, సురేందర్, ధర్మేందర్, అనిల్, అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నియామకం

దేవరుప్పుల: బహుజన్ సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా మబ్బు ఉదయ్‌ను నియమించినట్టు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం జనగామలో రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నం చేతుల మీదుగా ఉదయ్‌కు నియమాకపు పత్రం అందించారు.

సన్మానం

పాలకుర్తి: ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ఎస్. రవీందర్‌ను మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. మాజీ ఎంపీపీ గద్దం యాకసోమయ్య, ఏఎంసీ డైరక్టర్ గోనె అశోక్‌రెడ్డి, నాయకులు నీరటి చంద్రయ్యలు, మానస భాస్కర్, నారగోని ఎల్లయ్య, బండిపెల్లి వెంకన్న తదితరులు ఉన్నారు.

అభినందనీయం



దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయని ఎంఈఓ కళావతి అన్నారు. సోమవారం చిన్నమడూరు ఉన్నత పాఠశాలలో జీఎన్‌కే కన్‌స్ట్రక్షన్ ప్రతినిధి గొరిగె నర్సింహ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లు పంపిణీ చేశారు.

జీఎంను కలిసిన నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీవాస్తవను సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, ఖాజీపేట ఇంజనీరింగ్ బ్రాంచి సెక్రటరీ ఇల్లందుల రాజేందర్ సోమవారం సికింద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రైల్వేకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని జీఎం దృష్టికి తీసుకెళ్లారు.

కేసు నమోదు

దేవరుప్పుల: జనగామ–సూర్యాపేట రహదారి గొల్లపల్లి సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఊర సృజన్‌కుమార్ తెలిపారు. గొల్లపల్లికి చెందిన బట్ట రమేష్ ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. రహదారిపై ఆగి ఉన్న ట్రాక్టర్ వల్ల రమేష్ ప్రమాదానికి గురయ్యారని బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

క్లుప్తంగా

బస్సులు సీఎం సభకు .. విద్యార్థులు ఆటోల్లో బడికి..



జనగామ: సూర్యాపేటలో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు బస్సులను పంపించడంతో సర్కారు బడికి వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తప్ప లేదు. సోమవారం సీఎం సభ నేపథ్యంలో జనగామ మండలం చౌడారం మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు ఆటోలు, ద్విచక్రవాహనాలు ఆలస్యంగా స్కూల్‌కు వెళ్లాల్సి వచ్చింది. సాయంత్రం సమయంలో బడి ముగిసిన తర్వాత పిల్లలు ఇంటికి చేరుకునే వరకు రాత్రి అయింది. రాజకీయ పార్టీల సభలు, శుభకార్యాల సమయంలో బస్సులు అద్దెకు పంపిస్తే విద్యార్థుల పరిస్థితి ఏంటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

‘మతోన్మాదాన్ని అడ్డుకునేది కమ్యూనిస్టులే’


మాట్లాడుతున్న ప్రసాద్

జనగామ రూరల్: మోదీ ప్రభుత్వ పాలనలో నయా ఫాసిస్ట్ స్వభావం కుల మతవాద మతోన్మాద నిరంకుశ శక్తులను అడ్డుకునేది కమ్యూనిస్టులేనని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్రి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని పూసల భవనంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అధ్యక్షతన రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రం హిందుత్వ కార్పొరేట్ శక్తుల పాలనకు దానిని వ్యతిరేకిస్తున్న లౌకిక ప్రజాస్వామిక శక్తులకు మధ్య ఘర్షణ పెరగడం ప్రధాన ధోరణిగా ఉందన్నారు. కార్మికులు, రైతులు, ఇతర తరగతులకు చెందిన కష్టజీవులు తమ జీవనోపాధిని, ఆర్థిక హక్కులను పరిరక్షించు కోవడానికి ఐక్య పోరాటాలు చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, కల్యాణం లింగం, లలిత తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ



జనగామ: పట్టణంలోని 3వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లకు టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు భూమి పూజ చేపట్టారు. డాక్టర్ రాజమౌళి, వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, మచ్చ ప్రవీణ్, దుర్గేష్, ప్రభాకర్ ఉన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిల్పూరు: ఉచిత వైద్య శిబిరాలని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకుడు, మాజీ మార్కెట్ డైరెక్టర్ రంగు హరీష్ అన్నారు. శ్రీపతిపల్లి గ్రామంలో సోమవారం హరీష్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులచే ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు.-ార్యక్రమంలో ఉడుత వెంకన్న, దిండిగల రాజయ్య, కొంరయ్య, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

‘హామీలు నెరవేర్చాలి’

జనగామ రూరల్: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జ్ బోడ సునీల్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు గద్దం సోమరాజు అధ్యక్షతన నిర్వహించిన వీహెచ్‌పీఎస్, ఎంఎస్పీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా అధ్యక్షురాలు తిప్పారపు జ్యోతి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ గద్దల కిషోర్ , పైస రాజశేఖర్, సందెన రవీందర్, గువ్వల రవి, విజయ్ ఆంజనేయులు, సంపత్ పాల్గొన్నారు

రిజర్వేషన్ల పెంపు హర్షణీయం



బచ్చన్నపేట: సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంచడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ జాతీయ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చల్ల ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అట్లూరి లక్ష్మణ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేయని అభివృద్ధి ఏడాదిన్నర కాలంలో సీఎం చేశారని అన్నారు.